క్లుప్తంగా

అంగరంగ వైభవంగా శ్రీకృష్ణుడి ఊరేగింపు



శ్రీకృష్ణుడిని ఊరేగిస్తున్న భక్తులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలో త్రైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక కోదాడ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి ముగింపు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణభగవాన్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్వాయి రమేష్, మహేష్, అరుణ, శైలజ, నాగరాజు, కృష్ణ, చందు, విజయభాస్కర్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



వెంకటాచారికి ఆర్థికసాయం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

గరిడేపల్లి : మండలంలోని కీతవారిగూడెం గ్రామానికి చెందిన తంగెళ్లపల్లి వెంకటాచారి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడి చేయి కోల్పోయాడు. దీంతో అతని పరిస్థితి గురించి తెలుసుకున్న తంగేళ్లపల్లి విద్యాసాగర్ (అమెరికా) మట్టపల్లి విశ్వబ్రాహ్మణ సత్రం అధ్యక్షుడు ఉద్దోజు సత్యనారయణచారి ద్వారా శుక్రవారం రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఉన్నారు.

పట్టపగలే విద్యుత్ వెలుగులు



పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు

చిలుకూరు : మండలంలోని నారాయణపురంలో పట్టపగలు కూడా వీధి లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. వాటిని ఆఫ్ చేడయానికి ప్రతి బజార్‌కు ఆన్‌ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేసినప్పటికీ, గ్రామ పంచాయతీలో సరిపడా సిబ్బంది ఉన్నా ఎవ్వరూ పట్టించుకోవపోవడంతో లైట్లు పగలు పూట కూడా వెలుగుతున్నాయి.


కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దు చేయాలి

హుజూర్‌నగర్ : ఉద్యోగుల కాంట్రాక్ట్ ఏజెన్సీలను రద్దుచేసి ప్రభుత్వమే వారికి జీతాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో కాంట్రాక్ట్ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను దశలవారీగా రెగ్యులరైజ్ చేసి వారిని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగయ్య, శీను, కోటి, శ్రీను, నాగరాజు, రాములమ్మ, పద్మ, కైరున్‌బేగం, గోవిందమ్మ, సునీత, పద్మ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలను పారదర్శకంగా చేపట్టాలి

కోదాడ : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల పక్రియను పారదర్శకంగా షెడ్యూల్ ప్రకారం చేపట్టాలని టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ ఆర్.రామనర్సయ్య కోరారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలోపే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో స్కావెంజర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో బడుగుల సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషిచేయాలి



జ్యూట్ బ్యాగులు పంపిణీ చేస్తున్న కమిషనర్, ఎంఈఓ, కౌన్సిలర్

హుజూర్‌నగర్ : ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0లో భాగంగా శుక్రవారం హుజూర్‌నగర్‌లోని బాలకల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల శుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పారిశుద్ధ్యం, తడి పొడి చెత్తను వేరు చేయటం, హోం కంపోస్ట్ తయారీపై ప్రయోగాత్మక అవగాహన కల్పించారు. జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్, ఎంఈఓ సైదానాయక్, హెచ్ఎం లతీఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నడిగూడెం : క్రీడల్లో గెలుపు ఓటములను సహజమని, రెండింటిని ఒకటే స్ఫూర్తితో తీసుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ స్థాయి పాఠశాలల క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గ స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజయాలు సాధించి, కోదాడ నియోజకవర్గానికి పేరు తేవాలన్నారు. భవిష్యత్‌లో కోదాడ నియోజకవర్గంలో తన సొంత ఖర్చులతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడలు నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్, స్థానిక సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, స్థానిక ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, స్కూల్ గేమ్స్ సమాఖ్య జిల్లా కార్యదర్శి అజీంబాబా, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేషం, గడ్డం వెంకటేశ్వర్లు, పాతకొట్ల ప్రకాష్, నడిగూడెం, కాగితరామచంద్రాపురం సహకార సంఘాల చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



నడిగూడెం : విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్



కోదాడ : వినాయక విగ్రహాల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వినాయక చవితిని శాంతియుతంగా జరుపుకోవాలి

కోదాడ : వినాయక చవితి ఉత్సవాలను నియోజకవర్గ ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ కోరారు. శుక్రవారం కోదాడలోని విగ్రహాల తయారీ కేంద్రాల నుంచి గ్రామాల్లో ప్రతిష్ఠించడానికి విగ్రహాలను తీసుకెళ్తున్న వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

మోతె : బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను అండగా ఉంటానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలో సర్వారం పీఏసీఎస్ డైరెక్టర్ కోడి లింగయ్య తల్లి కోడి బొందమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మండల కేంద్రంలో మేకల లింగయ్య, ఉపేందర్‌ల తల్లి భూదేవమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు, గ్రామ శాఖ అధ్యక్షుడు పొడపంగి యలమంచి, సర్పంచ్ శ్యామలేటి కోటేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వైద్య రంగానికి అధిక ప్రాధాన్యం

కోదాడ : తెలంగాణ ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆయుష్మాన్ భవ కార్యక్రమంపై ఆశ వర్కర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కరోనా కలాం నుంచి ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ప్రభుత్వం కోదాడకు వంద పడకల వైద్యశాలను మంజూరు చేసిందని, దీంతో కోదాడ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. కార్యక్రమంలో వైద్యులు కళ్యాణ్‌చక్రవర్తి, నిరంజన్, లక్ష్మీప్రసన్న, సనా, సాంబశివరావు, మధుబాబు, పద్మ, సబిత, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దర్గాలో ఎమ్మెల్యే పూజలు

మోతె : మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలోని దర్గాను శుక్రవారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు, ముస్లింలు ఉన్నారు.

న్యాయవాదుల రక్షణకు సమగ్ర చట్టం తేవాలి

కోదాడ : న్యాయవాదుల రక్షణకు సమగ్ర చట్టం రూపొందించాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు కోరారు. ఏపీలోని నందిగామలో న్యాయవాది రాజుపై సీఐ దురుసుగా ప్రవర్తించడాన్ని ఖండిస్తూ శుక్రవారం కోదాడలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఐపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జానీపాషా, చలం, నాగరాజు, సుధాకర్‌రెడ్డి, రంగారావు, సిలివేరు వెంకటేశ్వర్లు, యడవల్లి వెంకటేశ్వర్లు, అక్కిరాజు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు



హుజూర్‌నగర్‌లో..

సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

హుజూర్‌నగర్ : ఆంధ్రప్రదేశ్‌లోని నందిగామలో న్యాయవాది కోట రాజు పట్ల దురుసుగా ప్రవర్తించి, భౌతికదాడికి పాల్పడిన నందిగామ రూరల్ సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాది రాజుపై సీఐ దురుసుగా ప్రవర్తించడాన్ని ఖండిస్తూ శుక్రవారం హుజూర్‌నగర్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. అనంతరం అదనపు జిల్లా న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లకు తీర్మాన కాపీలను అందజేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, చల్లా కష్ణయ్య, యాదగిరి, వి.అంజయ్య, రమణారెడ్డి, ఎం.అంజయ్య, రాఘవరావు, సురేష్, మామిడి వెంకయ్య, పి.శ్రీనివాసరావు, గోపినాథ్, సైదా హుస్సేన్, వీరయ్య, రామ లక్ష్మారెడ్డి, రాముడు, శంకర్, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వారసత్వం కమ్యూనిస్టులదే

మోతె : తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులని, బీజేపీ, బీఆర్ఎస్‌లకు సంబంధం లేదని సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఇండ్ల మల్సూర్ స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ముల్కూరి గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగం మల్ల య్య, కుంచం గోపి, మోతె గ్రామ కార్యదర్శి దోసపాటి శ్రీను, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయుధ పోరాట వారోత్సవాలు

నడిగూడెం : మండలంలోని సిరిపురంలో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునగాల పరగణాలో ఆనాడు జరిగిన సాయుధ పోరాటంలో అమరులైన తాడూరి జనార్దనాచారి, వెంపటి కనకయ్య, చల్లా రాములు, వెంపటి రామకోటయ్యలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు నాగమణి, భద్రమ్మ, వెంకటేశ్వర్లు, గోపి, శ్రీకాంత్, వెంకన్న, నరేష్, వీరయ్య, రాములు, వినయ్ పాల్గొన్నారు.



నడిగూడెం : సిరిపురంలో అమరవీరుల స్మారకస్థూపాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

దాడులు చేసుకోవడం సరికాదు

హుజూర్‌నగర్ : సమస్యలు వచ్చినప్పుడు చట్టపరంగా పరిష్కరించుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు ఎస్.వేణు అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడులు చేసుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వి.వెంకన్న, పి.వెంకన్న, జి.వెంకన్న, శ్యామ్, నరేష్, నాగేంద్రబాబు, ప్రభాకర్ తదతరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

నడిగూడెం : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పందిరి నాగిరెడ్డి కోరారు. శుక్రవారం నడిగూడెం, రామాపురం గ్రామాల్లో నిర్వహించిన ఊరు మనదిరా– కాంగ్రెస్ పార్టీ మనదిరా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణమాస పూజలు



గరిడేపల్లి : శ్రీకోదండ రామస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు



హుజూర్‌నగర్ : లలితా సహస్రనామ ఏకార్చనలో పాల్గొన్న భక్తులు

గరిడేపల్లి : శ్రావణ మాసం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీకోదండరామస్వామి దేవాలయంలో శుక్రవారం అర్చకులు సుదర్శనం శ్రీనివాస్‌చార్యులు, సుదర్శనం రాజన్‌చార్యులు వేదమంత్రోత్సవాలతో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా శ్రీవేంకటేశ్వర స్వామి జన్మనక్షత్రం అయిన శ్రావణ నక్షత్రం సందర్భంగా పొలాల అమావాస్య కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి ఆవు పాలు, పెరుగు, తేనే, పంచదారతో అభిషేకం చేశారు. అనంతరం నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

లలితా సహస్రనామ ఏకార్చన

హుజూర్‌నగర్ : పట్టణంలోని కనకదుర్గ ఆలయంలో శ్రావణ శుక్రవారం చివరి రోజు సందర్భంగా భక్తులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్విరామంగా లలితా సహస్రనామ ఏకార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, పారాయణం చేశారు. అనంతరం శ్రీ అన్నమయ్య భజన మండలి బృందం భక్తి గీతాలు ఆలపించారు. గుడిసేవ విశేష పూజల అనంతరం తీర్థ ప్రసాద వినియోగం గావించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి, ట్రస్ట్ సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

బూరుగడ్డలో సహస్ర కుంకుమార్చన

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు సహస్ర కుంకుమార్చనలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమార్చనలు, సేవాకాలం, అలంకరణ, మంగళాశాసనం, తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపి లక్ష్మణరావు, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, యరగాని కిరణ్‌కుమార్‌గౌడ్, ఉపేందర్, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



నేరేడుచర్ల : ఇంజనీర్లను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



నేరేడుచర్ల : ఇంజనీర్లను సన్మానిస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : ప్రఖ్యాత ఇంజనీర్, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా నేరేడుచర్లలో శుక్రవారం లయన్స్ క్లబ్, వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల, గరిడేపల్లి మండలాల్లోని ట్రాన్స్‌కో, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల్లో పనిచేస్తున్న ఏఈలు పందిరి శ్రీనివాస్, ఆర్.నగేష్, శ్రీనివాస్‌రెడ్డి, గాయత్రి, శృతిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, సభ్యులు కొణతం సీతారాంరెడ్డి, శ్రీరాంరెడ్డి, క్రాంతికుమార్, శ్రీనివాస్, సూర్యనారాయణరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, వాసవి, వనిత క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, పొలిశెట్టి సంధ్య, సభ్యులు భాగ్యలక్ష్మి, శ్రీనివాస్‌రావు, నాగరాజు, సత్యనారాయణ తదితరులున్నారు.

మిట్స్ కళాశాలలో..

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజనీరింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి, హుజూర్‌నగర్ ఏఈ రాంప్రసాద్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిలుకూరు : విద్యార్థులు చేసిన ప్రయోగాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా జరుపుకోవాలి

కోదాడ : వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కాంగ్రెస్ నాయకుడు పందిరి నాగిరెడ్డి కోరారు. శుక్రవారం మోతె మండలం తుమ్మలపల్లి గ్రామస్తులకు ఆయన ఉచితంగా వినాయక విగ్రహాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 100 విగ్రహాలను భక్తులకు, యువకులకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్‌రావు, ప్రభాకర్, బన్నీ, మహేష్, ఉదయ్, జయపాల్ తదితరులు పాల్గొన్నారు.



కోదాడ : వినాయక విగ్రహం అందజేస్తున్న పందిరి నాగిరెడ్డి

మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి

మునగాల : గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని స్థానిక ఎస్ఐ పి.లోకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన తెలిపారు. విమండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని తెలిపారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

నడిగూడెం : గణేష్ మండపాల ఏర్పాటు కోసం సంబంధిత నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని నడిగూడెం ఎస్ఐ ఏడుకొండలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి, భద్రతలకు విఘాతం కలగకుండా శాంతియుతంగా ఉత్సవాలు జరుపుకోవాలని కోరారు. ముఖ్యంగా మండపాల వద్ద డీజే సౌండ్ సిస్టం పెట్టవద్దన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

మునగాల : అంగన్‌వాడీలో పనిచేసే సిబ్బందిని పర్మినెంట్ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె చేస్తుండటంతో వారిని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఉన్నతాధికారులు బెదిరింపులతో పాటు వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. అంగన్‌వాడీ సిబ్బంది సమ్మెకు సీఐటీయూ మద్దతు ఉందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం, మండల నాయకులు అల్లి నాగరాజు, అంజిబాబు, వెంకన్న, పరుషరాములు, లింగయ్య, ఆంజనేయులు, వెంకన్న పాల్గొన్నారు.

అమరవీరుల ఉద్యానవనానికి మట్టి సేకరణ

కోదాడరూరల్ : ఢిల్లీలో నిర్మించతలపెట్టిన అమరవీరుల ఉద్యానవనం కోసం మట్టి సేకరిస్తున్నామని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ అన్నారు. శుక్రవారం మేరా మాటీ– మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని నల్లబండగూడెంలో మట్టి సేకరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దేవరశెట్టి సత్యనారాయణ, బేతు శ్రీరామ్, కంకణాల సాయి, పరశురామ్, నరసింహారావు, పాపారావు, వెంకయ్య, పెద్దులు ఉన్నారు.

అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

కోదాడ : దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరులను స్మరించుకోవాలని బీజేపీ నాయకులు కోరారు. మేరా మిట్టి– మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని 206, 207 పోలింగ్ కేంద్రాల పరిధిలో మట్టిని సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలో జాతీయ యుద్ధస్మారకం వద్ద యుద్ధవీరుల ఉద్యానవనం నిర్మిస్తున్నారని, దీనికోసం దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి మట్టిని, మొక్కలను సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అక్కిరాజు యశ్వంత్, బొలిశెట్టి కృష్ణయ్య, కొండ్లె రవికుమార్, యాదా రమేష్, వంగవేటి శ్రీనివాస్‌రావు, సాతులూరి హనుమంతరావు, వెంకటేష్, శంకర్ పాల్గొన్నారు.



కోదాడ : మట్టి సేకరిస్తున్న బీజేపీ నాయకులు

'నా భూమి– నా దేశం'

నడిగూడెం : మండల కేంద్రంలోని రాజావారి కోట ఎదుట శుక్రవారం బీజేపీ నాయకులు 'నా భూమి– నా దేశం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు షేక్.లతీఫ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పరబ్రహ్మాచారి, సీనియర్ నాయకుడు ముప్పారపు చినకొండయ్య పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ హామీ మరిచిన బీజేపీ ప్రభుత్వం

మునగాల : బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని, ఇప్పటికైనా స్పందించి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం కోరారు. మండల కేంద్రంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షకు శుక్రవారం సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొత్తపల్లి అంజయ్య మాదిగ, మండల శాఖ అధ్యక్షుడు లంజేపల్లి శ్రీను మాదిగ, శ్రీను, సైదులు, వెంకన్న పాల్గొన్నారు.



మఠంపల్లి : దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

మఠంపల్లి : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చిలక దేవభిక్షంమాదిగ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దేవపంగు బాబుమాదిగ, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు కస్తాల వెంకటేశ్వర్లు మాదిగ, నాయకులు దేవపంగు ప్రసాద్‌మాదిగ, నాగరాజుమాదిగ, తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షకు మద్దతు

చిలుకూరు : ఎస్సీ వర్గీకరణపై చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ చిలుకూరులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన నిరాహార దీక్ష శుక్రవారం అయిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకుల దీక్షకు టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు దొడ్డా గురవయ్య, గంగిరెడ్డి సైదిరెడ్డి, నాయకులు కొల్లు సత్యనారాయణ, గుండు వీరబాబు, మస్తాన్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, మండల ఇన్‌చార్జ్ మల్లెపంగు సూరిబాబు, నాయకులు సిద్దెల శ్రీను, వడ్డేపల్లి రామకృష్ణ, లచ్చయ్య, బాలు, వీరబాబు, సైదులు, సిద్దు, చిరంజీవి, శంకర్, విశాల, గోపి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మాదిగల ద్రోహిగా మిగులుతుంది

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టకపోతే బీజేపీ మాదిగల ద్రోహిగా మిగిలిపోతుందని ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజుమాదిగ అన్నారు. కోదాడలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్ష శుక్రవారం 7వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో గంధం కోటయ్య, అశోక్, సత్యరాజు, రాంబాబు, నరేష్‌నాయక్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



సన్మానం పొందిన ఉపాధ్యాయులతో ఎంపీపీ శ్రీనివాస్

హుజూర్‌నగర్ : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని జిల్లా పరిషత్ (క్యాంప్) ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం రాధా దుర్గా, ఉపాధ్యాయులు వేముల శ్రీనివాస్, బేబీ రాణి, వి.అన్నపూర్ణ, కె.వెంకటేశ్వరరావు, సీహెచ్.జయమ్మ, పతంజలి శాస్త్రి, సీఆర్‌పీ తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కల పంపిణీ

నేరేడుచర్ల : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కౌన్సిలర్ కోదమగుండ్ల సరిత కోరారు. శుక్రవారం ఆమె నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 8వ వార్డులో హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు అధికారి నజీర్, ఆర్‌పీ శివలక్ష్మి, నాయకులు కోదమగుండ్ల నగేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను తిప్పికొట్టాలి

గరిడేపల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో జరిగిన సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు నంద్యాల పిచ్చిరెడ్డి, సీతారాములు, పెంటయ్య, రాంబాబు, హుస్సేన్, సైదులు, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

అర్హులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ టి.నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన చెక్ యువర్ ఓటు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

• గణేష్ విగ్రహాలు సిద్ధం



వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. దీంతో చిలుకూరు మండలం సీతారాంపురం పరిధిలో మహారాష్ట్రకు చెందిన కార్మికులు తయారు చేసిన వినాయక విగ్రహాలు అమ్మకానికి ఉంచారు. ఒక్కో విగ్రహం రూ.10 వేల నుంచి 20 వేల వరకు రేటు ఉన్నట్లు వారు తెలిపారు. – చిలుకూరు